పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 30: పద్మ అవార్డులకు నామినేషన్లను ఆహ్వానిస్తూ హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించే పద్మ అవార్డులకు నామినేషన్లను ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్ట్, సోషల్, ప్రజా వ్యవహారాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం అండ్ పరిశ్రమ, వైద్యం, సాహిత్యం, విద్య, సివిల్ సర్వీసెస్, క్రీడలు ఇతర కేటగిరీల్లో సేవలందించిన వారు www.padmaawards.gov.inలో జూలై 31లోగా ఆసక్తి ఉన్న జిల్లాకు చెందిన వారు డీఐవో ఎన్ఐసీ ద్వారా సంబంధిత హెచ్‌వోడీలకు నామినేషన్లను సమర్పించాలని సూచించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు..

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 30: జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం చేనేత కళాకారులకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డు కోసం దరఖాస్తులు కోరుతున్నట్టు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకురాలు హేమలత ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులు చేనేత కళాకారులకు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇస్తారన్నారు. అవార్డు గ్రహీతలకు రూ.25వేల నగదు, మెమొంటో, సర్టిఫికెట్‌తో సత్కరిస్తారన్నారు. చేనేత కళాకారులు 2023 డిసెంబర్ 31 నాటికి 30 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని, చేనేత రంగంలో 10 ఏళ్లకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలన్నారు. ఔత్సాహికులు దరఖాస్తు ఫారం నింపి నైపుణ్యతను చాటే నమూనాలను చేనేత, జౌళి శాఖ కార్యాలయానికి పంపించాలన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికుడి మృతి

- మృతదేహంతో రోడ్డుపై బైఠాయింపు
- 24 గంటల తర్వాత అంత్యక్రియలు

చింతకుంట వద్ద ధర్నా చేస్తున్న వారితో మాట్లాడుతున్న పోలీసులు

అందోల్, జూన్ 30: పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే చింతకుంటలో శనివారం పంచాయతీ కార్మికుడు ప్రకాశం మృతి చెందాడని, అతడు మృతి చెంది 24గంటలు గడిచినా పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు సీఐటీయూ నాయకులతో కలిసి మెదక్– జోగిపేట ప్రధాన రహదారి చింతకుంట వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుడు మృతి చెందితే పంచాయతీ కార్యదర్శి కనీ సం గ్రామంలోకి రాకపోవడం దారుణమన్నారు. మృతుడి కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుడికి ప్రమాద బీమా ఉన్నప్పటికీ కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా అది అమలు కావడంలేదని ఆరోపించారు. మృతుడి కుటుంబానికి తీవ్ర అన్యాయం చేసిన కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయడంతోపాటు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల పరిషత్ సూపరింటెండెంట్ అశోక్, జోగిపేట ఎస్సై అరుణ్‌కుమార్‌గౌడ్ చింతకుంటకు వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి నచ్చజెప్పారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, ప్రమాదబీమాను సైతం వర్తించేలా చేస్తామని చెప్పడంతో మృతదేహాన్ని రోడ్డుపై నుంచి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. రోడ్డుపై ధర్నా చేయడంతో ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

ధరణి దరఖాస్తుల పరిశీలన

గుమ్మడిదల, జూన్ 30: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఆదివారం మండల కేంద్రమైన గుమ్మడిదల తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాభవాని ఆధ్వర్యంలో గిర్దావరి శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిశీలించారు.

చేసిన పనులే గుర్తింపునిస్తాయి

మండల సమావేశంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్



ఎంపీపీ రవీందర్‌గౌడ్, జడ్పీటీసీ ప్రభాకర్‌ను అధికారులతో కలిసి సన్మానిస్తున్న ఎంపీడీవో అరుణ

జిన్నారం, జూన్ 30: విధులను సమర్థవంతంగా నిర్వహిస్తేనే గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ రవీందర్‌గౌడ్ అన్నారు. జులై 4వ తేదీతో ఎంపీటీసీల పదవీ కాలం ముగియనుండడంతో ఆదివారం చివరి మండల సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్పీటీసీ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు జోడెడ్ల లాంటి వారని, అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కలిసి పని చేయాలన్నారు. కరెంటు కోతలు అధికమవుతున్నాయని ఖాజీపల్లి–మాదారం ఎంపీటీసీ భార్గవ్ సభలో ప్రస్తావించారు. అన్నారం–జిన్నారం గ్రామాల మధ్య రోడ్డు మరమత్తులు పూర్తిగా జరగలేదని వావిలాల పీఏసీఎస్ చైర్మన్ శంకర్‌రెడ్డి అన్నారు. అనంతరం జడ్పీటీసీ కె.ప్రభాకర్, వైస్ ఎంపీపీ గంగురమేశ్, ఎంపీటీసీలు, అధికారులు, జర్నలిస్టులను ఎంపీపీ రవీందర్‌గౌడ్ సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, సూపరింటెండెంట్ రాములు, కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బడిలో మత బోధనలు!

బొల్లారం, జూన్ 30: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తీకి చెందిన సెయింట్ జాన్ హైస్కూల్లో ఆదివారం మతపరమైన బోధనలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో సోమవారం నుంచి శనివారం వరకు విద్యా బోధన, ఆదివారం వస్తే క్రైస్తవ మత పరమైన బోధన కేంద్రంగా మారుతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది పాఠశాలనా, లేక మతపరమైన ప్రార్థనా మందిరమా అని స్థానికులు పాఠశాల ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు మేల్కొని ఇలాంటి పాఠశాలకు విద్యార్థులను పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. పాఠశాలలో జరుగుతున్న వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మనస్థాపానికి గురై వివాహిత ఆత్మహత్య

గుమ్మడిదల, జూన్ 30: దంపతుల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండడంతో మనస్థాపానికి గురైన భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన గుమ్మడిదల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తపల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన మస్కూరి భిక్షపతి చిన్న కూతురు మౌనిక(30)కు గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కోక్కోండ మల్లయ్య కొడుకు కోక్కోండ పోచయ్యకు 2016లో వివాహం జరిగింది. జూన్ 29న ఎప్పటిలాగే మళ్లీ ఇద్దరిమధ్య గొడవ జరగడంతో భర్త బయటికి వెళ్లిన తర్వాత కొడుకులను బయటకు పంపించి ఉరివేసుకుందని స్థానికులు తెలిపారు. తన కూతురు మరణంపై పలు అనుమానాలు ఉన్నాయని తండ్రి భిక్షపతి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం నర్సాపూర్ సర్కారు దవఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దార్శనికతకు మరో రూపం తుల్జారాంసింగ్

ఉద్యోగ విరమణ కార్యక్రమంలో సంగారెడ్డి ఎస్ఈ మాధవరెడ్డి

ఇస్నాపూర్ ఏడీఈ తుల్జారాం సింగ్‌ను సన్మానిస్తున్న విద్యుత్ అధికారులు, నాయకులు

పటాన్‌చెరు, జూన్ 30: ఇస్నాపూర్ ఏడీఈ టి.తుల్జారాం సింగ్ విద్యుత్‌శాఖలో దార్శనికతతో పనిచేశారని విద్యుత్‌శాఖ సంగారెడ్డి ఎస్ఈ మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరు మండలం పాటి ఘనపూర్‌లోని గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో ఇస్నాపూర్ ఏడీఈ ఆపరేషన్ టీజీఎస్‌పీడీసీఎల్ తుల్జారాం సింగ్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను విద్యుత్‌శాఖ అధికారులు, స్టాఫ్, కుటుంబ సభ్యులు, పలు పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. ఎస్ఈ మాధవరెడ్డి మాట్లాడుతూ తుల్జారాం సింగ్ మృదు స్వభావి అని, సమగ్రమైన అవగాహనతో విద్యుత్‌శాఖలో ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేవారన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు పలువురు మాట్లాడుతూ తల్జారాం సింగ్ కరోనా సమయంలో వలస కార్మికులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. విద్యుత్‌రంగంలో తెచ్చిన సంస్కరణల్లోనూ ఆయన పాత్ర కీలకం అని, సదాశివపేటలో పుట్టినందుకు ఆయన సొంత ప్రాంతంపై మమకారంతో పరిశోధన చేసి పుస్తకమే రాశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక జేఏసీలకు ఆయన అండగా నిలిచారన్నారు. తుల్జారాం సింగ్ రిటైర్‌మెంట్ తర్వాత జీవితం ప్రశాంతంగా ఉండాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లోకి రావాలని, ముమ్ముందు రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు తీవ్రతరం అవబోతున్నాయని, ఉద్యమనాయకుడిగా ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా తుల్జారాం సింగ్ మాట్లాడుతూ తన కుటుంబ సభ్యుల సహకారం, ప్రోత్సాహంతో డ్యూటీలో రాణించానన్నారు. విద్యుత్‌శాఖ తనకు ఉపాధి కల్పించిన తల్లి అని, విజయవంతంగా 35 ఏళ్లు పని చేశానన్నారు. భవిష్యత్తులోను సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తానని చెప్పారు. రచన వ్యాసంగం కొనసాగిస్తానని తెలిపారు. తనకు జీవితంలో అండగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఏడీఈ సురేందర్‌రెడ్డి, ఏడీ దుర్గాప్రసాద్, ఏడీఈ జహీరాబాద్ మధుసూదన్, ఇస్నాపూర్ ఏఈ వీరాంజనేయులు, కొల్లూరు ఏఈ రవిచంద్ర, నర్సింగ్ గుప్త పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని

సంగారెడ్డి, జూన్ 30: వానకాలం సీజన్‌లో అన్నదాతల అవసరాన్ని అసరాగా చేసుకొని ఎరువుల కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి అంబికా సోని హెచ్చరించారు. ఆదివారం మండల పరిధిలోని ఎరువులు, ఫర్టిలైజర్ విక్రయించే పీఏసీఎస్, ప్రైవేట్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను ఈపాస్ యంత్రం ద్వారానే అమ్మాలని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి లాభాలు దండుకునే ప్రయత్నాలను నిలిపివేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌ను తప్పకుండా పాటించాలని, ఎప్పటికపుడు ఎరువులు, విత్తనాల స్టాక్ వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి ఏవీజీకే ప్రసాద్ ఉన్నారు.

ఓడీఎఫ్ సీజీఎంగా శివశంకర ప్రసాద్

కంది, జూన్ 30: మండల పరిధిలోని ఎద్దుమైలారం ఆయుధ కర్మాగారం (ఓడీఎఫ్) నూతన చీఫ్ జనరల్ మేనేజర్‌గా శివ శంకర ప్రసాద్ ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు ఇక్కడ సీజీఎంగా పని చేసిన సుధాకర్ ఈ నెల 28న ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్థానంలో ఇదే పరిశ్రమలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ(ఓఎస్డీ)గా విధులు నిర్వహిస్తున్న శివ శంకరప్రసాద్‌ను నియమిస్తూ ఏవీఎన్ఎల్ సీఎండీ సంజయ్ ద్వివేది ఉత్తర్వులు జారీ చేశారు.

శివాజీ విగ్రహం ఆవిష్కరణ

ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ

పుల్కల్, జూన్ 30: మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముదిమాణిక్యం, బస్వాపూర్ చౌరాస్తాలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాలను ఆవిష్కరించారు. పీఠాధిపతులు మల్లన్నగిరి, దుద్గాల సర్వేశ్వర, అంతారం బాల జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ నిర్వహించారు. అనంతరం బస్వాపూర్‌లోని ఓ గార్డెన్‌లో ఎంపీపీ చైతన్యావిజయ్‌భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిల భారత మఠం, మందిర ప్రముఖ్ రామరాజు, జడ్పీ చైర్పర్సన్ మాట్లాడారు. ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ యాదగిరి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్య, రైతు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

హత్నూర, జూన్ 30: హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాలలో 2003–04 సంవత్సరంలో పదో తరగతి చదివి 20 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం మల్కాపూర్ శివారులోని ఓ రిసార్టులో పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఒకరినొకరు పలకరించుకొని బాగోగులు తెలుసుకున్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీలకు సన్మానం

బొల్లారం, జూన్ 30: ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదేళ్ల పదవీ కాలంలో వారందించిన సేవలను అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు

హత్నూర, జూన్ 30: మండలంలోని చింతల్‌చెరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముక్కిడి రాములు నూతన గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం జరిగిన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యేను రాములు దంపతులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నోట్ బుక్కులు పంపిణీ

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 30: విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మామిళ్ల నాగభూషణం ఆకాంక్షించారు. ఆదివారం మంజీరానగర్‌లో ధన్వంతరీ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సాయి పెట్ మోహన్ సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించాలన్నారు. చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు మాణిక్ ప్రభు నాయి, చీమలదారి శేఖర్, దుర్గేశ్, సుభాష్, అంజయ్య, యూత్ అధ్యక్షుడు చరణ్, నాయకులు సత్యం, గోపాల్, యాదగిరి, రమేశ్, చంద్రశేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Mrs. Lakshmi Bhaskara, W/o. Mr. K.K.A. Srinivasa Varadhan, R/o. Flat No. 902, Block B1, Elegance Apartments, Mettukaniguda, Gajularamaram (V), Qutubullapur (M), Medchal-Malkajgiri Dist., T.G, Hyderabad-55 has entered Agreement of Sale on 20-06-2024 with M/S. Neemsboro Estates Pvt. Ltd., Reptd. by its Authorized Signatory Sri S.V.N.R. Rama Rao, S/o. Late S.V.S. Ramalingeshwar Rao, R/o. Flat No. 411, 5th Floor, RBR Complex, Block-1, Miyapur, Hyderabad-49, T.G. through the Board of Resolution Dated on 27-01-2024 to sell Open Plot No. 294, admeasuring 200 Sq.yards in Survey Nos. 12/P and 26/P in "MANAVOORU PHASE -II", situated at Valloor Village, Nagalgidda Mandal, Sangareddy District, T.G. (purchased through Regd. Sale Deed 2955/2023, Dated 21-08-2023 & Patta No. T0915091365, A/c. No. 6111). Boundaries are N: Plot No. 295, S: Plot No. 293, E: Plot No. 285, W: 33' Wide Road and my client also has paid Part Sale Consideration. Therefore the General Public are hereby requested not to enter any kind of transactions in respect of Open Plot No. 294, admeasuring 200 Sq.yards in Survey Nos. 12/P and 26/P in "MANAVOORU PHASE -II", situated at Valloor Village, Nagalgidda Mandal, Sangareddy District, T.G. and if any enters, then my client is nowhere responsible for the same and same is not binding on my client.

Sd/- M.SRINIVAS RAO, Advocate & Notary
H.No. 5-5-5, Markandeya Nagar, UMCC Road,
I.D.A. Jeetimetla, Hyderabad - 500 055,
Cell No. 9705741272.

రోడ్లపై అడ్డగోలు తవ్వకాలు

- ప్రణాళికలేకుండా డ్రైనేజీ పైప్‌లైన్ల పనులు
- రోడ్లను తవ్వడంతో రాకపోకలకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

ఈదులనాగులపల్లి 14వ వార్డులో డ్రైనేజీపైప్‌లైన్ కోసం తవ్విన రోడ్డు

రామచంద్రాపురం, జూన్ 30: ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు జరుపకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అలసత్వంతో కొద్ది రోజులుగా ఈదులనాగులపల్లి గ్రామంలోని 14వ వార్డులో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసమని రోడ్లన్నింటిని తవ్వడంతో గుంతలమయం కావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోజుల వ్యవధిలోనే వార్డులో సుమారు ఐదు మార్గాల్లో డ్రైనేజీ పైప్‌లైన్ల కోసం తవ్వారు. పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తయిన మార్గాల్లో వెంటనే సీసీ రోడ్లు వేయిస్తే ఇబ్బందులు కొంతమేర తగ్గేవి. కానీ, ఆ దిశగా అధికారులు అడుగులు వేయడం లేదు. రెండు నెలలుగా గుంతల రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోడ్లన్నీ బురదమయం అవుతున్నాయని, రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ విషయంపై వెంటనే కమిషనర్ సంగారెడ్డి, చైర్పర్సన్ లలితాసోమిరెడ్డి, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, స్థానిక కౌన్సిలర్ రాజు స్పందించి రోడ్లను బాగుచేసి ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను తగ్గించాలని వార్డు కోరుతున్నారు.

30ఆర్‌సీపీ01ఎ: 30ఆర్‌సీపీ01బి: గుంతలతో బురదమయంగా మారిన సీసీ రోడ్డు






Happy Doctor's Day
SUNRISE HOSPITAL
Beside New Collectorate, Sangareddy Dist., T.S
Ph: 08455-270655, 298333, Mob: 9490298333
ఉమ్మడి మెదక్ జిల్లాలోనే 100 పడకలు గల అతి పెద్